


సేకరణ-సంపాదకత్వం: కాత్యాయనీ విద్మహే

తెలుగు ఆధునిక సాహిత్యప్రపంచంలో బుచ్చిబాబుగా పసిద్ధులైన శివారాజువెంకట సుబ్బారావు కథా రచయిత, నవలాకర్త, నాటక, నాటికా రచయిత, వ్యాసకర్త, సాహిత్య వివేచనా తత్పరుడు, ఆత్మ కథారచయిత, కవి, చిత్రకారుడు. 1946లో వెలువడిన ఆయన 'చివరకు మిగిలేది' నవలకు తెలుగు నవలా చరిత్రలో ఒక విశిష్టస్థానముంది. ఆయన 60 కథల వరకూ వ్రాశారు. ఆద్యంతాలు - మధ్య రాధ, ఉత్తమ ఇల్లాలు, ఒకే నిద్ర - ఎన్ని కలలు వంటి నాటకాలనూ, శిష్యరక్షిత, ఒమర్ ఖయ్యాం, రాయల కరుణకృత్యం లాంటి నాటికలనూ రాశారు. షేక్ స్పియర్ సాహితీ పరామర్శ చేశారు. 'నా అంతరంగ కథనం' అనే బాల్యజీవితానికి సంబంధించిన ఆత్మకథనూ, 'నన్ను మార్చిన పుస్తకం' అనే తన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన పుస్తక ప్రభావక శక్తి పరిచయాన్నీ రాశారు. బుచ్చిబాబు రచనల్లో ఆయన బహుముఖ సృజనాత్మక సాహిత్య వ్యక్తిత్వాన్ని వెల్లడించేవి ఆయన రాసిన కథలు. కథారచనలో సమకాలిక కథారచయితల కంటే భిన్నంగా తనదైన ధోరణినీ, శైలినీ, కథా శిల్పాన్నీ ఏర్పరచుకున్న రచయిత బుచ్చిబాబు. - ***కేతు విశ్వనాథరెడ్డి (దీపధారులు పుస్తకంలో)***

## బుచ్చిబాబు డైరీలు - సమయం, సందర్భం

**సాంఘిక, ఆర్థిక,** రాజకీయ, వైజ్ఞానిక సాహిత్య కళారంగాలలో చేసిన విశేషకృషివల్ల ప్రసిద్ధికి వచ్చిన వ్యక్తుల జీవితాలను పునర్నిర్మించి తరువాతి తరాలవాళ్ళకందించటానికి ఆయా వ్యక్తులు వ్రాసుకున్న డైరీలను - ఉత్తరాలను మించిన అధికారిక ఆధారాలు వేరేవీలేవు. ముఖ్యంగా సాహిత్య రంగంలో రచయితల వాఙ్మయ జీవిత సూచికలను సిద్ధం చేయటంలో భాగంగా వారి వాఙ్మయ జీవిత విశిష్టతలను వ్యక్తం చేసే డైరీలను - ఉత్తరాలను ప్రచురించటం ప్రయోజనకారిగా వుంటుంది.

డైరీ - దినచర్య రచన. వ్యక్తుల నిత్యజీవిత విషయాలను, కుటుంబ సంబంధాలను, స్నేహ సంబంధాలను, వృత్తిపర విషయాలను మాత్రమే కాక వాళ్ళ అభిరుచులను, అభిప్రాయాలను, కాంక్షలను, ఆంతర్యాలను, అలవాట్లను, ప్రవర్తనారీతులను, ఆశాభంగాలను పట్టి చూపించేది డైరీ. డైరీ వ్రాయటం అంటే వ్యక్తులు తమ అంతరంగాన్ని తామే తమముందు పరిశీలనకు పెట్టుకోవడమన్నమాట. ఏ

దాపరికాలు, భయాలు, వంచనలు లేకుండా అంతరంగాలను విప్పిపరచే వీలుండటం వల్ల డైరీలు చాలావరకు రచయిత అసలైన వ్యక్తిత్వానికి నిలువుటద్దాలుగా ఉంటాయి.

డైరీలు - ఉత్తరాలు ఆ వ్యక్తులకు సంబంధించిన విస్తృత సమాచారాన్నందిస్తాయి. ఈ విస్తృత సమాచారం తత్కాలంలో దానంతట అదిగా సాధించే ప్రయోజనం పెద్దగా వుండకపోవచ్చు. కానీ తరువాత తరువాత ఆ వ్యక్తులను చుట్టుకుని జరిగే పరిశోధనలకు ముడిపదార్థంగా పనిచేస్తూ మార్గదర్శక సూత్రాలను నిర్దేశించగల స్థితిలో వుంటుందనటంలో సందేహంలేదు. ఈ సందర్భంలో డైరీలను - ఉత్తరాలను చెత్తకింద తీసిపారేసిన వాళ్ళున్నప్పటికి అలాంటి వాటి ఆధారంతోనే వర్జీనియావుల్ఫ్ వంటి రచయితలు చక్కని జీవిత చరిత్రలను రూపొందించిన విషయం గమనించవచ్చు.

ఈ క్రమంలో సామాజిక సాహిత్య రంగాలలోని మనుషుల డైరీలకు మరింత ప్రాధాన్యత ఉంది. సమకాలీన సామాజిక రాజకీయాంశాల పట్ల రచయిత ప్రతిస్పందనా స్థాయిని, చైతన్యాన్ని, రచయిత సాహిత్య దృక్పథం రూపొందుతున్న క్రమాన్ని అర్థం చేసుకొనటానికి ఈ విధంగా డైరీలు వల్ల లభించే విస్తృత సమాచారం తోడ్పడుతుంది. అసలు సాహిత్యరంగంలో డైరీలను ఉత్తరాలను సేకరించి అధ్యయనానికి వీలుగా సంపాదించి ప్రచురించటం పాశ్చాత్య భాషాసాహిత్యాలననుసరించి వచ్చిన సంప్రదాయమే. 1857 తరువాత తెలుగు సాహిత్యంలో వచ్చిన నూతన పరిణామం ఫలితమిది. ఈ క్రమంలో గురజాడ అప్పారావుగారి డైరీలు - లేఖలు, కందుకూరి వీరేశలింగం పంతులుగారి డైరీలు - లేఖలు, విశ్వనాథ సత్యనారాయణగారి డైరీలు - లేఖలు ప్రచురించబడ్డాయి. 2007లో మనసు ఫౌండేషన్ ప్రచురించిన 'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' పుస్తకంలో 1935 నుండి 1941 వరకు లభించిన రావిశాస్త్రి డైరీలు చేర్చబడ్డాయి

ఆధునిక కాలంలో తెలుగుభాషా సాహిత్య రంగాలలో డైరీలను - ఉత్తరాలను సంపాదించి, ప్రచురించి అధ్యయనావకాశాలను విస్తృతం చెయ్యాలన్న దృక్పథం రోజురోజుకీ బలపడుతున్నది. ఈనాడు  అటు రచయితలు - ఇటు విమర్శకులు రచయితల డైరీలను, ఉత్తరాలను బయటపెట్టటం ద్వారా ఆయా రచయితల రచనల గురించి కొత్త కొత్త విషయాలను తెలుసుకోవటం ఎట్లా వీలవుతుందో చెప్తున్నారు.

నిజానికి బుచ్చిబాబు డైరీలను 1983 లోనే బుచ్చిబాబు వాఙ్మయ జీవిత సూచికలో భాగంగా అచ్చువేయటం జరిగింది . 1978-1983 మధ్యకాలంలో చివరకు మిగిలేది నవల మీద పిహెచ్‌డి కి పరిశోధన చేస్తూ బుచ్చిబాబు సాహిత్య వ్యక్తిత్వాన్ని దృక్పథాన్ని అర్థం చేసుకొనటానికి ఆయన సమస్త సాహిత్యాన్ని సేకరిస్తూ అధ్యయనం చేస్తున్న ఆరోజుల తపనను తీర్చిన సాహిత్యంలో బుచ్చిబాబు డైరీలు, ఉత్తరాలు ప్రధానమైనవి. బుచ్చిబాబుగారి భార్య శివరాజు సుబ్బలక్ష్మి గారు విశాల హృదయంతో అవి అన్నీ చూడటానికి నాకు అవకాశం ఇచ్చారు.  1980 మేలో వారం రోజులు, జూన్‌లో వారం రోజులు, జులైలో వారం రోజులు - 1981 జులైలో మరో వారం రోజులు హైదరాబాదులో వారింట్లోనే వుండి డైరీల పని చూసుకోవటం జరిగింది. యింకా మిగిలివున్న డైరీలను నాతోపాటు వరంగల్‌కు తీసుకొచ్చుకోవటానికి సుబ్బలక్ష్మిగారంగీకరించటంతో - తెచ్చుకున్న డైరీలపని 1981 సెప్టెంబర్‌లో కొంత, 1982 జనవరిలో మరికొంత చేసుకోగలిగాను. 1982 మార్చిలో మళ్ళీ ఒకసారి హైదరాబాదు వెళ్ళి మూడు రోజులుండి డైరీల పని పూర్తిచేసుకుని వచ్చాను.

బుచ్చిబాబు వ్రాసుకున్న డైరీలు మొత్తం 18 లభించాయి. వాటిలో మొదటిది 1935 సంవత్సరపు డైరీ. ఆ తరువాత నాలుగు సంవత్సరాల డైరీలు లేవు. 1940 సంవత్సరపు డైరీ ఉంది. ఆ తరువాత ఆరు సంవత్సరాల డైరీలు లేవు. మళ్ళీ 1947-48 సంవత్సరపు డైరీలు వున్నాయి. 1949 సంవత్సరపు డైరీలేదు. 1950 డైరీ వుంది. 1951 డైరీ లేదు. 1952 డైరీ ఉన్నది. తరువాత రెండు సంవత్సరాల డైరీలు లేవు. 1955, 1956 సంవత్సరపు డైరీలున్నాయి కానీ 1957 డైరీలేదు. 1958 నుండి 1967 వరకు మొత్తం పది డైరీలు వరుసగా

ఉన్నాయి. దొరికిన మొదటి డైరీ అంతముందునుండే ఆయన డైరీలు వ్రాయటం ప్రారంభించి వుండటానికి వీలుంది. 1967లో మరణించే వరకు ఆయన డైరీ వ్రాశాడు. అయితే మధ్యలో ఆయా సంవత్సరాల డైరీలు దొరకకుండా పోయినవి 15. వీటిని గురించి శ్రీమతి సుబ్బలక్ష్మిగారు కూడా ఏమీ చెప్పలేకపోయారు. ముఖ్యంగా బుచ్చిబాబు నవలా వస్తువును గురించి ఆలోచించే సమయంలోని డైరీలు దొరకక పోవటం వలన ఆ నవల గురించి తెలియవలసిన రచయిత అంతరంగం వెలుగులోకి రాకుండా పోయింది.

దొరికినంతవరకు డైరీలలో కొన్నిరోజులు అసలేమీ వ్రాయబడలేదు. మరికొన్ని రోజులలో ఎత్తివ్రాసి చూపించదగినంత ముఖ్యవిషయాలు కనిపించవు. అలాంటివాటినన్నింటిని వదిలివేయటం జరిగింది. ఆయన దినచర్యలన్నీ కూడా యధాతధంగా ఎత్తివ్రాయలేదు. వాఙ్మయ జీవిత విశేషాలయిన రచనలు చేయటాన్ని గురించిన వివరాలను, వాటికి సంబంధించిన ఆదాయాలను, చేసిన ఉపన్యాసాలను, సమకాలీన సాహిత్యం, సినిమా మొదలైన కళారూపాలను గురించిన అభిప్రాయాలను, సమకాలీన రచయితలతో వున్న సంబంధ బాంధవ్యాలను దృష్టిలో వుంచుకుని బుచ్చిబాబు డైరీలలోని విషయాలను ఎత్తి వ్రాయటం జరిగింది. ఆ మేరకు బుచ్చిబాబు డైరీలు నా దృష్టి కోణం నుండి ,సాహిత్య సాంస్కృతిక ప్రయోజనాల కోణం నుండి కొంత సెన్సార్ అయినవనే చెప్పాలి.

బుచ్చిబాబు డైరీలు 1935 నుండి లభిస్తున్నాయి. అప్పటికి ఆయనకు 20 సంవత్సరాలు. ఇంటర్‌మీడియట్ చదువు పూర్తయింది. రచయితగా, చిత్రకారుడుగా, నాటక అభిమానిగా సాహిత్య అధ్యయన పరుడుగా ఆయన రూపొందుతున్న కాలం అది. ఆ కాలంలోనే ఆయన దినచర్య రచన ప్రారంభించారు.. ఇంగ్లీష్ భాషా సాహిత్యాల పట్ల ఆయనలో ప్రత్యేక అభినివేశం బలపడుతున్న కాలం కూడా అది. తరువాత ఆయన ఇంగ్లీష్ సబ్జెక్ట్‌తో బియ్యే చెయ్యటమే కాక ఇంగ్లీష్ ఎమ్మే కూడా చేసారు. అందువల్లనే కావచ్చు ఆయన డైరీలు చాలా వరకు ఇంగ్లీష్‌లోనే ఉన్నాయి. వాటిని ఎడిట్ చేస్తూ ఎత్తి రాసుకొంటున్నప్పుడు నేను ఇంగ్లీష్‌లోనే రాసుకొన్నాను. బుచ్చిబాబు చిత్రకారుడు కూడా కనుక డైరీలలో చాలా వాటికి స్వయంగా చిత్రించి వేసుకొన్న కవరు పేజీలు ఉన్నాయి.

ఈ డైరీలు బుచ్చిబాబు లేఖలే కాక ఆయనకు ఇతర సాహిత్యకారులు రాసిన లేఖలుతో సహా 'బుచ్చిబాబు వాఙ్మయ సూచిక' ను రూపొందించి నా సిద్ధాంత వ్యాసం 'చివరకు మిగిలేది:మానసిక సామాజిక స్రవంతి- నవలా విమర్శ' కు అనుబంధంగా ప్రచురించి ఇప్పటికి 32 ఏళ్ళు. 2015(జూన్ 14)-2016 బుచ్చిబాబు శత జయంతి సంవత్సరం. కొత్తతరాన్ని బుచ్చిబాబు సాహిత్య అధ్యయనం వైపు ప్రేరేపించటానికి బుచ్చిబాబు డైరీలు ప్రచురించటం అవసరమని అదెలా ఆచరణ సాధ్యం చెయ్యాలా అని ఆలోచిస్తున్న తరుణంలో 2015 జూన్ 14న అమెరికాలో వీక్షణం నెలవారీ సదస్సులో నేను పాల్గొనటం జరిగింది. కిరణ్‌ప్రభ గారి ఇంట్లో జరిగిన ఆ సదస్సులో బుచ్చిబాబు సాహిత్యం గురించి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఆ సందర్భంలో సాగిన సంభాషణ ఫలితం బుచ్చిబాబు డైరీలను కౌముదిలో సీరియల్‌గా ప్రచురించటానికి కిరణ్‌ప్రభగారు ఇష్టంగా ముందుకు రావటం. కొత్తతరం పాఠకులకు కొత్త పద్ధతిలో బుచ్చిబాబును చేరువ చెయ్యటం మంచిదే కదా అని నేను 'సరే' అన్నాను. ఇంగ్లీష్‌లో ఉన్న డైరీలను తెలుగు చేసి వేద్దామని కూడా ఆయనే అన్నారు. బుచ్చిబాబు డైరీల ప్రచురణకు సమయం సందర్భం ఇలా సమకూడాయి. ఈ నాడు ఇందుకు అవకాశం కల్పించిన కౌముది నిర్వాహకులు కిరణ్‌ప్రభ గారితో పాటు, ఆనాడు ఈ పనిలో ప్రేరణ అయిన బంగోరె (బండిగోపాలరెడ్డి )గారు ఈ పని ఇంత సమగ్రంగా చేయటానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన శివరాజు సుబ్బలక్ష్మి గారు - నాకెప్పుడూ స్మరణీయులు.

- కాత్యాయనీ విద్మహే

(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# 1966

## జనవరి

5. షేక్స్ పియర్ పుస్తకం ప్రారంభించాను. 1. 05 నుండి 3 పేజీలు రాసాను.

6. షేక్స్ పియర్ పుస్తకం 3 పేజీలు రాసాను. డైరీ అట్టలు ,బొమ్మలు వేయటం పూర్తయినది. షేక్స్ పియర్ పుస్తకం 4 పేజీలు రాసాను.

7. షేక్స్ పియర్ పుస్తకం 3 పేజీలు రాసాను. మరో రెండు పేజీలు --- పుస్తకాలకు అట్టలు వేసి రాత్రి 11. 30 కి పడుకున్నాను.

8. సావనీర్ కు మల్లాది రామకృష్ణ శాస్త్రి పై వ్యాసం.

9. షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను. రస్సెల్ ని చదివాను.

11. లాల్బహదూర్ శాస్త్రి మరణం. షేక్స్ పియర్ 2 పేజీలు రాసాను.

13. షేక్స్ పియర్ 3 పేజీలు.

14. షేక్స్ పియర్ 4 పేజీలు రాసాను.

15. షేక్స్ పియర్ 4 పేజీలు రాసాను.

16. షేక్స్ పియర్ 6 పేజీలు రాసాను.

17. షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను. మామ్ వ్యాసం.

18. షేక్స్ పియర్ 2 పేజీలు రాసాను.

19. షేక్స్ పియర్ 4 పేజీలు రాసాను.

20. --- రాత్రి 3 పేజీలు రాశాను.

21. వ్యాసం 6 పేజీలు రాసాను.

23. వ్యాసం 5 పేజీలు రాసాను. రాత్రి 4 పేజీలు రాసాను.

24. --- జ్వరం తోనే వ్యాసం పని కొంచెం చేసాను.

25. ఈ రోజు నుండి 33 రోజుల సెలవు. వ్యాసం లో 10 పేజీలు రాసాను. 5పేజీలు షేక్స్ పియర్ ..

26. షేక్స్ పియర్ పై వ్యాసం లో చివరి కొన్ని పేజీలు.

27. షేక్స్ పియర్ లో వదిలేసిన నాటక సమాచారం రాసాను . 2 పేజీలలో ముగింపు రాసేసాను.

28. విజయవాడకు ---

30. కవిత కు మనస్తత్వ ప్రధానమైన కథ ఒకటి ప్రారంభించాను. 12 గంటలవరకు 12 పేజీలు రాసాను. తరువాత మరో మూడు పేజీలు---

31. కవితకు పంపాల్సిన కథ పూర్తి చేసి ,గుంటూరు కు పోస్ట్ చెయ్యటానికి ఇచ్చేసాను.

## ఫిబ్రవరి

1. ఉదయం 8.20 కి ద్వారపూడి చేరాను .. మాఘమ్ ను చదువుతూ---

2. నైరూప్య చిత్రం వేస్తూ--- మాఘమ్ ను చదువుతూ..

3. నైరూప్య చిత్రం ఉదయం 11 గంటలకు పూర్తయింది. ల్యాండ్ స్కేప్ ఒకటి ప్రారంభించాను..పేపర్ మీద .. ప్రీస్ట్ లే నాటకం చదువుతూ... సాయంత్రం 5 గంటలకు తాపేశ్వరం లాక్ కు వెళ్లి గుడిసెలు ,చెట్లు పెన్సిల్ స్కెచ్ వేసాను.

4. కాన్వాస్ బోర్డు చిత్రం ప్రారంభించాను.

5.పత్రిక నుండి మాఘం వ్యాసానికి 116/ చెక్ వచ్చింది .. కోటేశ్వర రావు గారి కోసం కథ ప్రారంభించాను.

10. ... సత్తి సహాయం తో ల్యాండ్ స్కేప్ పెయింటింగ్ వేసాను. మాఘమ్ ను చదువుతూ .. రాత్రి 11 వరకు పేకాట .

12. మాఘమ్ ను చదువుతూ ...

13. మాఘమ్ ను చదువుతూ ...

14. రిక్షాలో బయటకు వెళ్లి పొలాలు ,చెట్లు ... స్కెచ్ లు వేస్తూ... మాఘమ్ ను చదువుతూ ...

15. వాంగోష్ పద్ధతి లో పొలాలు,చెట్లు చిత్రాలు ప్రారంభించాను. రస్సెల్ ను చదువుతూ ...

16. రాత్రి 9 కి ఒక అబ్బాయిని తీసుకొని జట్కాలో కేసవరం వెళ్లి రైల్వేపరిసరాల నుండి అందమైన దృశ్యాల రంగుల పెన్సిల్ స్కెచ్ ...

17. కేసవరం స్కెచ్ మెరుగులు దిద్దుతూ... రంగులలో చాలా బాగా వచ్చింది. రస్సెల్ ను చదువుతూ..

18. ఆఫ్ హ్యూమన్ బ్యాండేజ్ 790 పేజీలు పూర్తి చేసి ఒక బరువు దింపుకున్నాను.

19. లాండ్ స్కేప్ పాడైంది .. కేసవరం చిత్రం...

20. రస్సెల్ ను చదివాను.

25. ... హైదరాబాద్ చేరాను ..

## మార్చ్

1. విశాలాంధ్ర లో 18 రూపాయలకు 'ది మూవీస్' పుస్తకం కొన్నాను.

3. 'ది మూవీస్' చదివాను. ఉగాది ప్రత్యేక సంచికకు రస్సెల్ పద్ధతిలో ఇద్దరు వ్యాపార వేత్తల చుట్టూ నడిచే పెద్ద కథ 'మరమేకులు – చీ రమడతలు' ప్రారంభించాను...సాయంత్రం ఇంటి దగ్గర 4 పేజీలు రాసాను.

4. పెద్దకథ 5 పేజీలు రాసాను. మలయాళం మాతృభూమి పత్రిక నుండి 20/ రూ మనియార్డర్ వచ్చింది.

5. శామ్ రచన ఇంటలిజెంట్ ఉమెన్స్ గైడ్ పెలికాన్ ప్రచురణ 7/6– నిద్ర మీద మరొక పెలికాన్ పుస్తకం 4/6 కు కొన్నాను. పాలెట్ నైఫ్ తో తిరుపతి కొండల కాన్వాస్ పెయింటింగ్ వేసాను. కథ 8 పేజీలు రాసాను.

6. 11 గంటల వరకు కథ రాసాను. సాయంత్రం 5 గంటల వరకు కాన్వాస్ పెయింటింగ్. 4 పేజీలు కథ రాసి రాత్రి 12 గంటలకు పడుకొన్నాను.

7. 12 గంటల వరకు 10 పేజీలు కథ రాసాను. గంట పెయింటింగ్ చేసాను. 5 పేజీలు కథ రాసాను.

8. రాత్రి 10 గంటలకు పెద్ద కథ పూర్తి చేసాను. మొత్తం 118 పేజీలు.

9. ఈ రోజు ఉదయం 10 గంటల వరకు కథ సరిచేసి పంపేసాను.

10. ఇంటలిజెంట్ ఉమెన్స్ గైడ్ చదివాను.

12. తిరుపతి కొండల దృశ్యం ఆయిల్ పేపర్ చిత్రం ప్రారంభించి మధ్యాహ్నం 12 గంటలకు ఒక స్థాయికి తెచ్చాను. .. షా ను చదువుతూ...

13. ఉదయం 11 గంటలకల్లా తిరుపతి కొండల చిత్రం పూర్తయింది.

20. రోజంతా స్కెచ్ లు వేస్తూ ...

21. షా ను చదివాను. ఆయిల్ స్కెచ్ లు వేసాను.

22. షా ను చదివాను.

23. ఉగాది. తలంటి స్నానం .. కొత్త స్కెచ్ లు ప్రారంభించాను. కాశ్మీర్ కాలువలు .. చెట్లు ..

25. లత, శివరామకృష్ణ గారి కొడుకు వచ్చారు. 'చివరకు మిగిలేది' అసలు ప్రతి ఇయ్యటానికి అంగీకరించాను. ఆయిల్ స్కెచ్ పూర్తయింది.

26. మరమేకులు – చీరమడతలు ప్రచురించబడిన ఆంధ్రపత్రిక ఉగాది సంచిక వచ్చింది.

28. గుంటూరు నుండి వి. భాస్కర రెడ్డి వచ్చాడు. కవిత లో కథ కోసం 50 రూ ఇచ్చాడు.

## ఏప్రిల్

3. రాత్రి కాన్వాస్ కత్తిరించి చదరపు ముక్క మీద పఠాన్ కోట రైల్వే స్టేషన్ స్కెచ్ వేయటం ప్రారంభించాను.

10. హిల్మెన్ ,షా ,ఇలియట్ లను చదువుతూ...

12. రష్యన్ పనోరమా చదివాను.

13. కవిత్వం మీద పని ప్రారంభించాను. తాజాగా రాసిన అజ్ఞానం .. ఇందులో మొదటి కవిత.

15. కవిత్వం పుస్తకం సిద్ధం చేస్తూ ... మూడు నాలుగు కవితలు తిరిగి రాసాను.

17. పియర్ సన్ ,రష్యన్ పనోరమా చదివాను. కవితలు తిరిగి రాసాను.

21. 11రోజుల ఆర్జిత సేవకు దరఖాస్తు చేసాను. మాక్ మిల్లన్ లో 'వర్డ్స్ అండ్ రియాలిటీ' కొన్నాను. 6/80... ఆస్కార్ వైల్డ్ ను చదివాను.

22. సావనీర్ కోసం 'యాస్పెక్ట్స్ అఫ్ యాక్టింగ్' వ్యాసం ప్రారంభించాను.

23. బుక్ లింక్స్ వెళ్లాను. సి.పి.రామస్వామి రాసిన లైఫ్ అఫ్ అనీబిసెంట్ ,నాగార్జున కొండ పై ఒక కరపత్రం తెచ్చాను.

27. షేక్స్ పియర్ పుస్తకానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డ్ .

## మే

అనారోగ్య కారణంగా 10 వతేదీ నుండి 26 వరకు హాస్పిటల్ లో ..

26. సాయంత్రం 6.30 కి ఇంట్లో ..

27. మంచం మీద విశ్రాంతి తీసుకొంటూ ... కొత్త ఇంగ్లీష్ నిఘంటువు ,ఆక్స్ఫర్డ్ కాటలాగ్ చదివాను.

28. కాటలాగ్స్ ,షేక్స్ పియర్ విమర్శ ,,హ్యూమన్ డిసీజెస్ –చదివాను.

30. శ్రీకాంత శర్మ నుండి పెద్ద ఉత్తరం .. 'మరమేకులు –చీర మడతలు' లోని సూర్యోదయ వర్ణనలకు సమాంతరంగా సంస్కృత సాహిత్యం లోని వర్ణనలను చూపిస్తూ రాసాడు.

31. నేకేడ్ ఐ కార్టూన్స్ చదివాను.

## జూన్

1. బ్రాడ్లే రచన 'షేక్స్ పియర్' చదివాను.

2. జార్జ్ ఆర్ వెల్ వ్యాసాలు చదివాను.

3. కథను సవరించటం ప్రారంభించాను. షేక్స్ పియర్ విమర్శ చదివాను.

4. విశాలాంధ్రకు వెళ్లి 100 గ్రేట్ మోడరన్ లైవ్స్ కొన్నాను. రూ . 19–50. మోడరన్ లైవ్స్ చదివాను.

6. 'మెన్ హూ రూల్డ్ ఇండియా' చదివాను.

7. 'బెటర్ ఇంగ్లీష్' చదివాను.భారతి లోని పెద్ద కథ సవరించాను.

8. రాత్రి కథ సవరణలు... యూలిసెస్ ,గుడ్ ఇంగ్లీష్ మొదలైనవి చదివాను.

10. మెడికల్ ఎన్ సైక్లోపీడియా , 'లాస్ట్ డేస్ ఆఫ్ హిట్లర్' తెచ్చాను.

11. 'లాస్ట్ డేస్ ఆఫ్ హిట్లర్' చదివాను. పెద్ద కథ సవరణలు పూర్తయ్యాయి.

14. పుట్టిన రోజు. సత్తి టెన్నిసన్ పోయెమ్స్ తెచ్చాడు.

18. కల్చర్ పై ఇలియట్ పుస్తకం తెచ్చాను.

## జులై

8. దాశరధికి ఆర్నాల్డ్ వ్యాసాలూ ,వరల్డ్ క్లాసిక్స్ పంపమని దాశరధికి రాసాను.

11. కృష్ణకృపాలిని రాసిన ఎ న్యూ హిస్టరీ అఫ్ సాంస్క్రిట్ లిటరేచర్ చదివాను.

17. కాలెండర్ కోసం ఒక పడవ చిత్రం వేసాను.

## ఆగస్ట్

2. కామన్ హాల్ లో నా యాభై పెయింటింగ్స్ ప్రదర్శన.

11. 'ఆర్ట్ అఫ్ సెటైర్' చదివాను. పోస్టర్ పేపర్ తో ఒక పుస్తకాలు పెట్టుకొనే పెట్టె చేసాను.

12. డి. బాల గంగాధర తిలక్ పై నా వ్యాసం భారతిలో ప్రచురించ బడింది.

13. ఇలస్ట్రేటెడ్ వీక్లీ ,ఆర్ట్ ఆఫ్ సటైర్ ,నోయల్ అన్నం రాసిన ఆర్నాల్డ్ వ్యాసాలు చదివాను.

14. షేక్స్ పియర్ ప్రతి పని ప్రారంభించాను. చెప్తుంటే 5 పేజీలు సాంబమూర్తి రాసాడు. 11 గంటలకు పేవ్ మెంట్ దుకాణానికి వెళ్లి 3 టైం ,2 లైఫ్ ,2 ఇలస్ట్రేటెడ్ వీక్లీ లు తెచ్చాను. షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను.

15. కుదిరిన పెళ్లి పై వ్యాసం ... షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను.

16. ఒక పత్రిక కోసం కథ అడుగుతూ పోతుకూచి ఉత్తరం రాసాడు.

17. షేక్స్ పియర్ 5 పేజీలు రాసాను.

21. వెస్ట్రన్ ఆర్ట్ పై వ్యాసం కోసం హరిబాబు వచ్చాడు. పుస్తకం కవర్ డిజైన్ కూడా.. షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను.

22. షేక్స్ పియర్ 5 పేజీలు రాసాను.

23. పోతుకూచికి కథ ఇచ్చాను. స్థానం కు అంకితం పూర్తయింది. ఉపోద్ఘాతం ,చివరి అధ్యాయం 15 పేజీలు ఈ రోజు రాసాను. సాయంత్రం 4 కు బుక్ లవర్స్ కు వెళ్లి ఫాక్ట్స్ అఫ్ ఇంగ్లీష్ రూస్ 13/ కి కొన్నాను. షేక్స్ పియర్ కు తుది మెరుగులు దిద్దటం పూర్తయింది.

24. షేక్స్ పియర్ పూర్తి చేసి 10 గంటలకు ఆంజనేయులుకి ఇచ్చాను పోస్ట్ చేయమని.

28. పాత పుస్తకాలకు కవర్ డిజైన్స్ వెయ్యటం తో గడిచి పోయింది.

29. రస్సెల్ పై వ్యాసం రాయటానికి చదువుతూ...

## సెప్టెంబర్

1. యువ  నుంచి భద్రం వచ్చాడు అజ్ఞానం వ్యాసాల కోసం.  మద్రాస్ బయో కెమిస్ట్రీ విభాగానికి చెందిన కుమార్ తో ,సభాపతితో కబుర్లు. వాళ్ళే నవలను తమిళంలోకి అనువదించారు.

2. డ్రామా &ట్రెడిషన్ చదివాను.

5. రస్సెల్ పై వ్యాసం కోసం సమాచార సేకరణ .. 50 పేజీలు చదివాను.

6. యువ కోసం 'యూత్ హూ రన్ అవే' వ్యాసం ప్రారంభించాను.

7. అజ్ఞానం వ్యాస వరుసలో యువ కోసం రాస్తున్న జనం ఇళ్ల నుండి ఎందుకు పారిపోతున్నారు అనే విషయం పై వ్యాసం పూర్తి చేసాను.

8. యువ వ్యాసం కోసం వచ్చిన భద్రానికి ఉదయం వ్యాసం ఇచ్చేసాను.డబుల్యూ.  అలెన్ ను చదివాను.

10. బుక్ లవర్స్ కు వెళ్ళాను. 1)లైఫ్ ఆఫ్ రేనియర్,2)హెచ్. బెల్లాక్ రాసిన కాషనరీ వెర్సెస్ , 3)ఇలస్ట్రేటెడ్ హిస్టరీ అఫ్ సైన్స్ రూ 23/ తెచ్చాను. ఆఖరి విడత పుస్తకాల కవర్లు పూర్తయ్యాయి.

12. రస్సెల్ వ్యాసం పని. 5 పేజీలు.

13. రస్సెల్ వ్యాసం 3 పేజీలు .

16 . 10 పేజీలు రస్సెల్ వ్యాసం.

19. రస్సెల్ వ్యాసం మరిన్ని పేజీలు. బిచ్చగాళ్ల మీద రాయటానికి ప్రారంభించాను.

21. కథ 3 పేజీలు.

22 . రస్సెల్ వ్యాసం 3 పేజీలు రాసాను.

23. రస్సెల్  వ్యాసం పూర్తయింది . 75 పేజీలు వచ్చింది.

24. చివరి పేజీ తిరగ రాసాను. భారతి కి పంపేసాను.

26 . బిచ్చగాళ్ల పై కథ ప్రారంభించాను.

27. 'ముష్టి నిజం' కథ పూర్తి చేసాను.

## అక్టోబర్

2. యూత్ మీటింగ్ కి నోట్స్ తాయారు చేసుకొంటూ ..

5. బుక్ లవర్స్ కు .. ఏజ్ అఫ్ స్కాండల్ .. కొన్నాను. అఫ్ హ్యూమన్ బ్యాండేజ్  సినిమా చూడటానికి  పివి తో ప్లాజా కు .. మొదటి సగం బాగుంది. రెండవ సగం మందకోడిగా నడిచింది.

7. నాగార్జున సాగర్ సభకు నోట్స్ రాసుకొంటూ .. పెంగ్విన్ ఎన్ సైక్లోపీడియా తెచ్చాను.

8. నాగార్జున సాగర్ --- సాయంత్రం 7. 30 కి సమావేశ స్థలానికి .. చీఫ్ ఇంజనీర్ వి. గోపాల రావు అధ్యక్షత .. 7.40 ఉపన్యాసం మొదలు పెట్టాను. మొదటి 15 నిమిషాలు నాలుక ,గొంతు పొడారి పోయాయి. అనేక సార్లు మంచి నీళ్లు తీసుకున్నాను .. 8.40 వరకు మాట్లాడాను.

10. కృష్ణమీనన్ జీవిత చరిత్ర తెచ్చాను.

13. రస్సెల్ వ్యాసం 2 వ భాగం మొదలు పెట్టాను 10 పేజీలు రాసాను.

14. రస్సెల్ వ్యాసం ..

15. బుక్ లవర్స్ కు వెళ్లి 'ఏజ్ అఫ్ స్కాండల్స్' తెచ్చాను.

17.  రస్సెల్ వ్యాసం ---

19. రస్సెల్ వ్యాసం 10 పేజీలు రాసాను.

20. రస్సెల్ వ్యాసం పూర్తి చేసి భారతి కి పంపాను.

24. ఆహ్వానం .. 10 ఏళ్ల తెలుగు సాహిత్యం పై సదస్సుకు .. అంగీకరించాను. అజ్ఞానం వ్యాస పరంపరలో మొదటిది.. 'ఎక్కడికి పారిపోతావు తమ్ముడు' వ్యాసం వున్న 'యువ' విడుదలైంది.

27. సెంట్రల్ లైబ్రరీ నుండి 'మైండ్ యువర్ లాంగ్వేజ్' ,ఐవోర్ బ్రౌన్ ,హ్యూమన్ ప్రివిలేజ్ చదివాను.

## నవంబర్

1. జె. పి. సార్త్రే రాసిన 'వర్డ్స్' తెచ్చాను.

6. యువ దీపావళి సంచిక వచ్చింది-ముష్టి నిజం కథ తో ..

8. గాజుమేడ రిహార్సల్స్ .

10. గాజుమేడ రికార్డింగ్ పూర్తయింది.

13. నా కథ కిమ్మత్తైన కర్మ ఉన్న కథ సంకలనం 10 కాపీలు వచ్చాయి.

14. రస్సెల్ పై వ్యాసం 6 పేజీలు రాసాను.

20. రస్సెల్ పై వ్యాసం 4 పేజీలు. ..

27. రవీంద్ర భారతి లోని కళానికేతన్ గౌరవం పొందిన మొక్కపాటి పై 4 పేజీలు రాసుకొనమని చెప్పాను.

28. రస్సెల్ పై వ్యాసం తిరిగి చూసుకొనటం పూర్తి చేసి ముగింపు చేర్చాను. రస్సెల్ పై 3 వ వ్యాసం 84 పేజీలు .

29. రస్సెల్ పై చివరి వ్యాసం పంపించేసాను.

## డిసెంబర్

8. యువ కోసం 'గ్రంథకారుల అనామకోపాఖ్యానం' వ్యాసం ప్రారంభించాను.

11. సాయంత్రం యువ వ్యాసం 4 పేజీలు .

13. యువ వ్యాసం పూర్తి చేసి సాయంత్రం 3 గంటలకు భద్రానికి ఇచ్చాను.

14. అప్సర కోసం కథ ప్రారంభించి 5 పేజీలు రాసాను.

15. .. విడిచేసిన అసలు విషయం కథ పూర్తయింది. 25 పేజీలు . విశాఖ పట్నం నుండి వచ్చే కొత్త పత్రిక 'అప్సర' కు పంపాను.

22. రస్సెల్ వ్యాసానికి భారతి నుండి 250/రూ చెక్ వచ్చింది.

24. విశాలాంధ్రకు వెళ్లి ఫాస్టర్ రచన 'టూ ఛీర్స్ ఫర్ డెమోక్రసీ'తెచ్చాను. 6/రూ.

26. జయశ్రీ పత్రిక కోసం 'మన్ను-మశానం' కథ 10 పేజీలు రాసాను.

27. కథ పూర్తి చేసి రిజిస్టర్ పోస్టులో పంపుతూ ఆ విషయం టెలిగ్రామ్ ద్వారా తెలియపరిచాను.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments